ఒక తప్పు మరికొన్ని తప్పులకు దారితీ స్తే ఆశ్చర్యం లేదు. ఒక త్యాగం మరో త్యాగాన్ని కోరడం విచిత్రం కాదా?

"చిన్నమ్మా....ఆకలేస్తోంది. వాకూ్కడా అన్నం పెట్టవూ ?...." వాలుగేళ్ళ రవి కళ్ళలో అంతులేని ఆశ తొంగిచూస్తోంది. అ చిన్నారి పసిడి మొహంలో "చిన్నమ్మ పెట్ట దేమో...." అని రవ్వంత అనుమానం తొంగి చూస్తోంది.

గీత నుంచి ఏ సమాధానం రాకపోయేసరికి దిగులుగా ఆమె పడుకున్న పట్టె మంచం అంచున కూర్చుని వంటింట్లోకే తదేకంగా చూడ సాగేడు.

కిరణ్. భాను కంచంలో అన్నాన్ని ఆవకాయతో కలిపి చిన్ని ఉల్లిపాయలు నంచుకొని కరకర నమిలి చప్పుడు చేస్తూ తింటూవుంటే రవినోట్లో నీళ్ళూరేయి.... ఆగలేక మళ్ళీ అడిగాడు గీతను కుదుపుతూ.

చిన్నమ్మా అమ్మకి చెప్పను.... నిజం గాడ్ ప్రామిస్...." అన్నాడు తన కాన్వెంట్ తెలివినంతా ఉపయోగిస్తూ గీతను ఒప్పించడానికి.

రవి మాటలకి కళ్ళలో నీళ్ళు తిరగ్గా చటుక్కున లేచింది మంచంమీంచి గీత.

"దా....నీకూ అన్నం పెట్టనా?...." అంది వంటింటివైపు అడుగులు వేస్తూ.

వంటగదిలో నేలమీద కంచాలు వేసుకొని ఆవురావురుమని అన్నం తింటున్న తన పిల్లలను చూసేసరికి ఆమెకు గుర్తు వచ్చింది తనాపూట వంట చెయ్యలేదన్న సంగతి.

"అరె....పిల్లలు పాపం ఆకలికి పొద్దుటన్నమే తింటున్నారు. వాళ్ళకైతే ఫరవా లేదు. రవికెలా పెట్టను?"అనుకొని—

'రవీ..ఈ రోజు ఏమీ వండలేదమ్మా.. పోనీ బిస్కెట్లిస్తాను తింటావా?' అంది లాలనగా.

"వద్దు.... నాకు అలాంటి అన్నమే కావాలి...." అన్నాడు భాను కంచం వైపు చూపిస్తూ గోముగా—


"అది ఆవకాయ అన్నంరా....నువ్వు తినలేవు...." అంది వెనుతిరుగుతూ....

"చిన్నమ్మా.... అమ్మ వచ్చేస్తుంది.. తొందరగా పెట్టవూ...." అర్థిస్తూ అడిగాడు జాలిగా— గీత ఒక నిశ్చయానికొచ్చిన దానిలా గబగబా పీట. కంచంవేసి వాడు కోరిన విధంగానే అన్నం కలిపి నోటి కందించింది.

రవి ఎంతో ఆత్రంగా అన్నాన్ని చప్పరిస్తూ గుటకలు వేస్తూ తింటూవుంటే గీతకు కడుపులో దేవినట్లయింది.

"ఏరా బాబూ.... ఇంట్లో ఏమీ తినలేదా?" అంది వాడివీపుమీద ఆప్యాయంగా రాస్తూ.

"అమ్మ బ్రెడ్డిన్ బిస్కెట్లు, పాలు ఇచ్చింది. డోకూ.... యాక్.... విసిరేసి పరిగెట్టుకొని వచ్చేశాను...." ఘన విజయం సాధించినవాడిలా విజయగర్వంతో నవ్వుతూ చెప్పేడు రవి.




"తప్పుకదూ....తినకపోతే బలమెలా వస్తుంది మరి?...." అంది. అయిష్టంగా మొహంపెట్టి. జవాబు చెప్పకుండా ఊరుకొన్నాడు. కంచంలో అన్నం అయిపోయింది.

"ఇంకొంచెం కలపనా?"

"ఊఁ.... బోల్డు" అన్నాడు కొంచెం ఎక్కడ కలిపేస్తుందో అన్నట్లు. గిన్నెలో అన్నం కంచంలో వేసేసరికి 'రవీ....' అంటూ వచ్చింది మాలతి.

వంటింట్లో పిల్లల పక్కన కూర్చొని తన చెల్లెలితో కబుర్లు చెపుతున్న రవిని కోపంగా చూస్తూ అటుగా వచ్చింది పిలుస్తూ - అనుకున్న సమయంకంటె ముందుగా ఊడిపడ్డ తల్లిని భయం భయంగా చూసేడు రవి.

"అదేమిరా.... ఇక్కడ తింటున్నావు? నీకోసం అన్నీ వండి నేనక్కడ చూస్తూ కూర్చుంటే నువ్వొచ్చి ఇక్కడ తినడమేమిటి? అమ్మయ్యో! ఆవకాయ అన్నమే.... మొన్నంతా కడుపునొప్పని ఏడ్చి! ఇంకేమైనా వుందా? లే... లే..."

బలవంతంగా వాడి రెక్క పుచ్చుకు లేపి పెరట్లోకి తీసికెళ్ళి మూతి కడుగుతూ.... సన్న సన్నగా వాడికి వేస్తున్న చీవాట్లు గీత చెవినపడి దోషిలా తల వంచుకొని పిల్లల కంచాల్లో మజ్జిగపోసి లేచి చెయ్యి కడుక్కొని పోయి గదిలో మంచంమీద వాలిపోయింది. ....కంచంలో కలిపిన అన్నం ఆమెను వెక్కిరించినట్టయింది- అనుకోకుండా కళ్ళలో తిరిగిన నీళ్ళు చెంపల్ని తడపసాగేయి....మాలతి వస్తున్న అలికిడి విని చటుక్కున గోడవైపు తిరిగింది కన్నీళ్ళు కనబడకుండా....

"అదేమే పడుకున్నావు...." అంది మంచంమీద కూర్చుంటూ.

"ఏమీ లేదక్కా. పొద్దుటి నుంచీఒకటే నీరసం- కళ్ళు తిరిగిపోతూవుంటే లేవలేక అలాగే పడుకున్నాను. ఈ పూట వంట కూడా చెయ్యలేదు. పిల్లలు ఆకలంటూ పొద్దుటి అన్నమే తింటూవుంటే రవి

# మనదేమయినా మంచివాడే!

భాగవతుల గాయత్రి



'నాకూ పెట్ట'మని అడిగేడు. కలుపుతూ వుంటే నువ్వు వచ్చావు. తిననే లేదు వాడు పాపం!.." సంజాయిషీ ఇస్తున్న దానిలా.. "ఎప్పుడూ లేనిది పడకేశావేమిటి?మళ్ళీ ఏమైనా?...." అంటూ ఆగింది మాలతి. గీత జవాబియ్యకపోవడంతో ఆమెను బల వంతంగా తన వైపు తిప్పుకుంటూ కారు తున్న కన్నీళ్ళను తన పైట చెంగుతో వత్తుతూ "పిచ్చి గీతా.. ఏడుస్తావేమిటి? సంతోషించవలసిందిపోయి...." అంటూ తల నిమిరింది.... ఒక్కక్షణం అన్నీ మర్చిపోయి అక్క లాలనలో మైమరచి పోయింది గీత.

"వండలేదన్నావు.... రాత్రికి ఏమీ ప్రయత్నం చెయ్యకు- నేను కారియర్లో పెట్టి పంపిస్తాను నీకూ, మరిదిగారికీను వీడికిష్టమనిటమాటో పులుసుపెట్టి.బంగాళా దుంపలు వేయించి వుంచేను.... వీడేమో ఇక్కడ అన్నానికి కూర్చున్నాడు." అంది బంగమూతి పెట్టి గుమ్మందగ్గర నిలబడ్డ రవిని చూస్తూ.

"మొన్న నువ్వు పకోడీలు చేస్తూ వాడికీ నాలుగు పెట్టేవుట కదూ.... అవి తిని యింటికొచ్చి యింక రాత్రికి అన్నం తిన లేదు....పాలూ, బ్రెడ్డూ ఏమిచ్చినా వద్ద నేసి అలాగే ఆకలితో పడుకున్నాడు. ఎక్కడైనా ఏమైనా తింటే యిదే గొడ వనుకో వాడితో...."

అంతదాకా మాలతి అనునయ వాక్యా లతో సేద తీరుతున్న గీతకు మళ్ళీ విసుగు ముంచుకొచ్చింది అక్కయ్య ధోరణికి.... "ఆ రోజు బాగున్నాయి అంటూ రెండు ప్లేట్లకి పైగానే తినేశాడు రవి.. పోనీ యిష్టంగా తింటున్నాడు కదా అని తనూ పెట్టేసింది.. నూనెవి తింటే అరగవని మాలతి యిలాంటివి చెయ్యదని తనకి తెలుసు.. అయినా ఒక్కపూట వాడికిష్ట మైనవి తిని అన్నం మానేస్తే మాత్రం కొంపేం మునిగిపోతుందిట? అన్నింటికీ ఒకటే కంగారు ఈ అక్కయ్యకు...." అని మనసులోనే విసుక్కుంది గీత ఆమె విసుగుని గమనించకుండా చెప్పుకు పోతూనే వుంది మాలతి.

"నిన్న సినిమాకెళ్ళేమా?.... అక్కడ వాళ్ళ 'డాడీ'తో పేచీపెట్టి 'థంప్సప్'తాగే శాడు.... నామాట వింటేనా? అసలే ఎయిర్ కూల్డ్ టాకీస్.... ఇవాళ లేస్తూనే నాలుగు తుమ్ములు తుమ్మేడు. ఏ జలుబో చేసేక పరిగెట్టేబదులు ముందుగానే డాక్ట రుకి చూపిస్తే మంచిదని ఇవాళ ప్రొద్దున్నే తీసికెళ్ళి డాక్టరుగారిచేత నాలుగు మందులూ రాయించుకొచ్చి కొనేశాను.." అంది తన ముందు జాగ్రత్తకు చెల్లెలు సంతోషించాలని.

"ఊఁ...."వినాలనిలేక కళ్ళు మూసు కుని మూలిగింది గీత.

"సరే....నే వెళ్ళొస్తాను.... ఏడు దాటి అన్నం తింటే మళ్ళీ రాత్రికి హార్లిక్సు తాగడు రవి. రేపు నేనొచ్చి నిన్ను లేడీ డాక్టరుకు చూపిస్తాను. మళ్ళీ ఏమైనాపిచ్చి ఆలోచనలు బుర్రలో పెట్టుకోలేదు కదా! ఒక్కత్తివీ వెళ్ళకు.... అంటూ జాగ్ర త్తలు చెప్పి రవిని తీసుకొని భానునీ. కిరణ్ నీకూడా విసిగిస్తారంటూ తనవెంట పెట్టుకొని బయలుదేరింది మాలతి. లేడీ డాక్టరు దగ్గరికి రేపు వెళ్ళాలనుకోగానే పాత జ్ఞాపకాలు ఒక్కసారిగా చుట్టు ముట్టేయి గీతని....

* * *

"ముందుగానే జాగ్రత్తపడవలసింది. ఇప్పుడు భయపడి ఏం లాభం. సరే మీ యిష్టమే కానియ్యండి .... రేపువస్తే చేసే స్తాను...." అంది డాక్టర్ కరుణ....ఆమె తమ ఫామిలీ డాక్టరు కాబట్టి సులువుగా ఒప్పుకొందని సంతోషించింది గీత.

తోవలో రిక్షాలో గీత నిర్ణయం విని అవాక్కయిపోయింది మాలతి.

"ఏమిటీ గీతా ఈ పిచ్చిపని? ఇంటి దగ్గరే నాకీ విషయం చెప్తే యింత దాకా రానివ్వకపోదును....కావాలంటే వస్తారా పిల్లలు?" అంది.... ఆమె గొంతు జీర బోయింది.

"నీకు అర్థం కాదులే అక్కయ్యా! నా బాధ.... కిరణ్‌కి చూస్తే రెండేళ్ళు. భాను

UNDERGO Modern Magnetic treatment correspondence course in English. The All India Magnetotherapy College Regd. No-1822. KARIKAL-600 602.

అరు గుళ్ళ ఆటోమేటిక్ ఇంగ్లీష్ మోడల్ పిస్టల్
లైసెన్సు అవసరంలేదు




దృఢమైన మెటల్‌తో ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో తయారుచేయబడింది. క్రూరమృగాలు మరియు దొంగల బారినుంచి మిమ్మ రక్షించును. మిరు మిట్లుగొలిపే మంట మరియు పెద్ద ధ్వని వెలువడుతుంది. ధర రు. 66-50 బెల్టతో ఒరిజినల్ లెదర్ కేసు మరియు 200 గుళ్ళు ఉచితం అదనపు ప్రతి వంద గుళ్ళకు రు. 5/- పోస్టేజి రు. 8-50 అదనం. ఆర్డరు నేడే పంపండి.

VENUS SALES (AJ)
Mahabir Ganj, Aligarh.

అందరినీ అలరించే
"జ్యోతిచిత్ర"
చదివి ఆనందించండి!

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం
దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వరి బీజం(బుడ్డ) ఇసోస్నోఫిలియా, ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
5/1 బ్రాడీపేట, గుంటూరు. A.P.

చంటిపిల్ల.... ఒకవేపు దానికి సంరక్షణ చెయ్యలేకపోతూవుంటే అదనంగా యింకొకళ్ళు తయారైతే ఎంతకష్టం? పైగా నా ఆరోగ్యం కూడా అంత బాగా లేదు...." అంది ఆమెను ఒప్పించాలని.

"సరేగాని.... కొంచెం ఆలోచించి ఏదోనిర్ణయంతీసుకోవచ్చు.... తొందరపడి నువ్వు రేపు వెళ్ళకు...." అంది ఆదేశిస్తున్నట్లు.

"మళ్ళీ ఆలస్యమైనకొద్దీ 'అబార్షన్' కష్టమక్కయ్యా.... రేపైతే మీ మరిదిగారు కూడా యింట్లో వుంటారు...."

"వద్దు.... నామాట విను. రేపు మీ బావగారిని తీసుకుని మీ యింటికి వచ్చి మరిదిగారితో అన్ని విషయాలూ మాట్లాడుకుందాం.... ఇంతలో తొందరపడకు...." అంటూ తన మనసులో కోరికని మెల్లగా బైటపెట్టింది మాలతి.

ఒకవైపు దిగులు....మరొకవైపు సంతోషం, ఉక్కిరి బిక్కిరి చేసేశాయి గీత గుండెను.

"నిజంగానా? అక్కయ్యా...." అంది నమ్మలేని దానిలా.

"అవునే....అసలు నేనే నీకు ఎప్పుడో చెప్పాలనుకుంటున్నాను. ఇంతలో ఈ అవకాశం వచ్చింది. మొదటి మొగపిల్లవాడుతండ్రికిముద్దు....తొలి ఆడపిల్ల తల్లికి ముద్దు అంటారు.... అందుకని కిరణ్, భాను పుట్టినప్పుడు ఏమీ అనలేదుగానీ ఈసారి కాన్పు కలిగితే తప్పక నిన్ను అడగాలనే అనుకుంటున్నాను.... ఎలాగూ నీకు వొద్దనుకుంటున్నావు కాబట్టి కొన్నిరోజులు ఈ అక్కయ్యకోసం కష్టపడి....నీ భారాన్ని నాకు వరంగా యియ్యవే గీతా...." అంది. ఎంత ఆపుకుందామన్నా ఆమె కళ్ళలో నీళ్ళు ఆగకుండా జలజలా వర్షించేయి.

"ఛ....అదేం మాట....నేను నీకు వరమియ్యడమేమిటి? నువ్వు పెట్టిన భిక్ష కాదూ నా....ఈ....కాపురం? నేనూ.... నా పిల్లలూ నీకు ఏం చేసినా నీ ఋణం తీరదక్కయ్యా...." అంటూ తనూ కళ్లు తుడుచుకొంది గీత.

ఇన్నాళ్ళకి అక్కయ్య ఋణం తీర్చుకొనే అవకాశం లభించిందని గీతకి చాలా ఆనందంగా వుంది. చిన్నప్పుడే తండ్రి పోయి అనాథలయ్యారు తనూ, మాలతీ. తనకంటే వయసులో పదేళ్ళు పెద్దదయిన అక్క తననీ.... తల్లినీకూడా.... ఎంతో బాధ్యతతో చూసుకొనేది. జబ్బుపడ్డ తల్లి మంచంలో వుండగానే మాలతికి పొరుగూరి మునసబు వెంకటేశంగారి కొడుకుతో పరిచయమై అది ప్రేమగామారి పెద్దల ఆశీర్వచనంతో దంపతులయ్యారు. వాళ్ళు చాలా ఆస్తిపరులు. మాలతి చదువు, అందం, అణకువ చూసి చాలా ముచ్చటపడి చేసుకున్నారు. మాలతి భర్త పట్నంలో పేరుపడ్డ లాయరు. పెద్ద మేడ, స్వంతకారు ఆర్జించుకొని, స్థిరపడ్డవాడు. తల్లిపోయే ముందు పదేళ్ళ తనను అక్కయ్య మాలతికి అప్పగించి కన్ను మూసింది. అప్పటినుంచీ ఆమెతోనే పట్నం వెళ్ళిపోయి అక్కడే పెరిగింది తను. బావగారు సహృదయులు కావడంతో తనకు వాళ్ళ ఇంట్లో వుండటం పెద్ద కష్టం కాలేదు. తల్లి కంటే ఎక్కువగా పెంచి పెద్దచేసి చదువు చెప్పించి పల్లెటూర్లో మిగిలిన పొలం, ఇల్లూ అమ్మేసి వచ్చిన డబ్బుతో తనకు చేతనైన సంబంధం చూడాలని అనుకుంటూ వుండగానే మూర్తిని తను యిష్టపడటం, ఇరువురి మనసులూ పెనవేసుకోవడం గమనించి అక్కయ్య ఏ అడ్డుచెప్పకుండాతమ వివాహం వైభవంగా జరిపించింది. అంతేకాక తొలిచూలు.... మలిచూలు.... అంటూ తనకు భాను, కిరణ్ పుట్టినప్పుడు తల్లి లేనిలోటు తెలియకుండా చేసి అపురూపంగా తననూ, పిల్లలనూ అయిదో నెల దాకా అక్కడే వుంచుకుంది. ప్రక్క ప్రక్క వీధుల్లోనే ఇద్దరి యిళ్ళూ వుండటంవల్ల యిద్దరూ వేరు వేరుగా వున్నా ఒకరంటే ఒకరికి తరగని అనురాగంతో యిన్నాళ్ళూ "ఒకరి కొరకు ఒకరు" అన్నట్లున్నారు.

ఇన్ని విధాల ఆదుకున్న అక్కయ్యకు చిన్నిపాపలు లేనిలోటు తనవల్ల తీరుతుంది ఆమె అడక్కుండానే తను అనవలసిన మాట! తనకు తట్టనేలేదు.... పాపం ఎంత నొచ్చుకొందో ఆమె. ఎలాగైనా చక్కటి బాబునో, పాపనో కని అక్కయ్యకి కానుకగా యివ్వాలి. ఆమె ఒడి నిండాలి.... ఆ యిల్లు కళకళలాడాలి.... అమ్మ ఏ లోకానవున్నా తనని దీవిస్తుంది" అనుకుంది తృప్తిగా గీత.

గీతకి నెలలు నిండుతూవుంటే మాలతి ఆరాటం మరీ యెక్కువయిపోయింది. ఏడో నెలలోనే "నువ్వు చేసుకోలేవు పిల్లలతో...." అంటూ తన యింటికే తీసికెళ్ళిపోయింది గీతని.

మందులూ, టానిక్‌లూ, పళ్ళూ, పాలు యిస్తూ కంటికి రెప్పలా కాపాడింది. వద్దని గీత మొండికేస్తే-

"నీకోసం కాదులేవే....నువ్వు నీరసంగావుంటే నా బాబుకి బలంచాలదు. మరి నాకు చక్కటి, బొద్దుగావున్నబాబుకావాలి"

అనేది. ఒకసారి.

"అక్కయ్యా ఇంత చేస్తున్నావు. మరి నాకు పాప పుడితే."

"మరీ మంచిది. మా చెల్లాయిని పెంచేను. దాని రూపులోనే యింకొక ప్రతిరూపాన్ని దీపమనుకుని కళ్ళ కద్దుకుంటాను. నీకు తెలియదల్లే వుంది. నాకు ఆడపిల్లలంటే మరీ మోజు."

"అలాగా."

"మరేమిటనుకున్నావ్. ఎవరు పుట్టినా నీకు మాత్రం యిచ్చేది లేదమ్మాయ్. ఆ తరువాత అల్లరిపెడితే ఊరుకోను.." అనేది నవ్వుతూ....

గీత మనసులో దూరి నసపెడుతున్న చిన్న అనుమానాన్ని పటాపంచలు చేస్తూ—

అలా పుట్టిన రవి మాలతికి ప్రాణమైపోయేడు. అతి త్వరలోనే వాడు గీతకి పుట్టిన పిల్లడని మరిచిపోయిందా అనిపిస్తుంది ఎవరికైనా—

అతి పదిలంగా పువ్వులా ఎక్కడ నలిగిపోతాడో అన్నట్లు పెంచుతోంది వాడిని. తిండీ నిద్రా.... పగలూ రాత్రీ.. అన్నీ వాడితోటిదే లోకం అన్నట్లుంటారు భార్యా భర్తలిద్దరూ.

ప్రక్క ప్రక్క వీధుల్లో వుండటంవల్ల రాకపోకలు రవిపుట్టేక జోరుగా సాగేవి. ఎప్పుడైనా ఆటల్లో కిరణ్, భాను రవితో పోట్లాడితే విలవిల్లాడిపోయేది మాలతి. ఆ తరవాత వాడెంత ఏడ్చి గీపెట్టినా ఆడుకుందుకైనా పంపేది కాదు.... పైగా రకరకాలబొమ్మలు మరిన్ని కొని వాడి ముందు వేసి ఆడుకోమనేది. కొత్తబొమ్మలమోజులో రెండురోజులూరుకున్నా మళ్ళీ గీత యింటికొచ్చి ఆడుకుందుకే వాడు ఆరాటపడేవాడు. రవి పుట్టకముందు మాలతికిరణ్‌ని, భానుని ఎంతో గారాబంగా చూసేది. కానీ ఇప్పుడు వాళ్ళు రవినెక్కడ కొడతారో, గిల్లుతారో అని భయపడిపోతుంది. రవి మొదట్లో గీతని 'పిన్నీ' అని పిలిచేవాడు. కానీ గీతకెందుకో అలా పిలిస్తే ఎబ్బెట్టుగా అనిపించేది. వాడికా అలవాటు మాన్పించి 'చిన్నమ్మా' అని అలవాటు చేసింది కనీసం ఆఖరునైనా వాడితో అమ్మా అనిపించుకోవాలని. చిన్నప్పుడంతా ఏమో గానీ....కొంచెం పెద్దవాడవుతున్న రవిలో అందరి పిల్లలతో ఆడుకోవాలనీ....కలిసి తినాలనీ.... ఒకరిపై ఒకరు చేతులేసుకొని కథలు చెప్పుకుంటూ ఒకే మంచంలో పడుకోవాలనీ కోరికలు కలగడం మొదలైయ్యేయి. కిరణ్....భాను....అన్యోన్యంగా ఒకే మంచంమీద పడుకోడం, నిద్ర లేచింది మొదలు ఆడుకుంటూ.. పోట్లాడుకుంటూ....అమ్మని వేధించడం వాడికళ్ళకి ఎంతో యింపుగా వుండేది.... రోజూ మాలతి కన్ను కప్పి ఎలాగో గీత యింటికి చేరుకుంటాడు.

"చిన్నమ్మా.... అది పెట్టవూ.... ఇది పెట్టవూ..?" అంటూ గీత కొంగు పట్టుకు తిరిగే రవి మీద ఎంత చంపుకుందామన్నా మమకారం చావడం లేదు గీతలో—

గీత చేరదీస్తే వాడు తన కెక్కడ దూరమైపోతాడోనని మాలతి భయం!

గదిలో లైటువేసిగీతనితట్టి లేపుతూ—

"ఏంటలా వున్నావు గీతా.... పిల్లలేరీ?" అన్నాడు మూర్తి—

"అబ్బే.... ఏం లేదు. పిల్లలు అక్కయ్యతో వెళ్ళేరు...." అంటూ లేచింది గీత గత జ్ఞాపకాలను వెనక్కి నెట్టుకుంటూ—

* * *

ఒక రోజు సాయంత్రం ఊలు స్వెట్టరల్లుతూ ఈజీ చైర్లో కూర్చున్న గీతని సమీపించి చాలా రహస్యంగా.

"చిన్నమ్మా భానుకి తమ్ముడు పుడతాడుటకదూ ఎంచక్కా" అని అడిగాడు రవి కళ్ళు చక్రాల్లా తిప్పుతూ.

వాడి మనసులో భావం కళ్ళలో ప్రస్ఫుటిస్తోంది.

వాడిని ఒళ్ళోకి లాక్కొని ముద్దాడుతూ "ఊఁ నువ్వూ ఆడుకొందుగానిలే చిన్ని పాపాయితో" అందినిర్మలంగా నవ్వుతూ.

"చిన్నమ్మా....మరి మాకెప్పుడిస్తాడు దేముడు? ఒక చిన్నతమ్ముడో....చెల్లిలో వుంటే చక్కా రోజంతా ఆడుకోవచ్చు.." అన్నాడు ఆశగా.

"నీకూ యిస్తాడు రవీ .... పోయి ఆడుకో...." అని వాడిని సముదాయించి పంపేసింది గీత.

* * *

"అమ్మా.... నువ్వే దేముడికి పూజ చేస్తావు రోజూ?...." పాల గ్లాసు అందిస్తున్న మాలతి చేతిని నెట్టివేస్తూ అడిగే డాక రోజు రవి.

కొడుకు తెలివికి మురిసిపోతూ—

"అందరికీను.. అయినా వెంకటేశ్వరు



నూతనయవ్వనం పొందండి: సంతానవంతులు కండి! చర్మవ్యాధులనుండి విముక్తులు కండి!

హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మ వ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖి లాడ్జి యందు ఉదయం గం. 9 నుండి సాయంత్రం 6-30 వరకు క్యాంపు గలదు

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,
సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్ పార్కు రోడ్డు, గుడివాడ-521 301
ఫోన్సు: 522 & 540 SHAH ADS




చాకలి రావడం లేదా?
వాషింగ్ మెషిన్ కొనండి
బట్టలు ఎక్కువ కాలం మన్నుతాయి.
కరెంటు ఖర్చు నెలకు రూ. 2-00 మాత్రమే.
సంప్రదించండి:
సోనోవిజన్,
ఏలూరు రోడ్డు, విజయవాడ_2.
Suvarna

డికే ఎక్కువగా పూజ చేస్తానురా.... ఆయన మన యిలవేల్పు...." అంది భక్తిగా.

"మరి.... ఇలవేలుపు అంటే...."

"అంటే.... కోరిన కోరికలన్నీ తీర్చే దేముడన్న మాట.... భక్తిగా దండం పెట్టుకోవాలి రోజూ...." అంది వాడికి భక్తి మప్పాలని.

"మరి మనకిఒకచిన్ని పాపాయినిమ్మని అడుగు దేవుణ్ణి...." వాడి పిడుగులాంటి కోరికకి నిరుత్తరురాలయింది మాలతి.

"మనకి నిన్నొక్కడినే యిచ్చాడురా ఆ దేముడు...." అంది భారంగా.

"ఛీ.... ఈ దేముణ్ణి పూజ్జెయ్యకు.... ఈ దేముడు మంచాడు కాదు.... భానూ వాళ్ళమ్మ రోజూ శివుడికే దండం పెడుతుంది. నువ్వూ ఆ దేవుడికే పెట్టు.... అప్పుడు మనక్కూడా...." వాడి మాట పూర్తి కాకుండానే కంగారుగా.

"తప్పు తప్పు లెంపలేసుకో! దేముడినలా అనొచ్చా. క్షమించు తండ్రీ చిన్నవాడు" అంటూ తనే రెండు చెంపలూ వాయించుకొని వెంకటేశ్వరుడి పటానికి గోడవైపు తిరిగి దండం పెట్టింది.

వాడుమాత్రం నిరసనగా గోడపై వేలాడుతున్న పటం వైపొకసారి చూసి చేతో దేముడికి 'పచ్చి'కొట్టి పారిపోయాడు తూనీగలా.

దిగులుగా చూస్తూ వుండిపోయింది మాలతి.

* * *

ఈ మధ్య రవి పోరు మరీ విచిత్రంగా మారిపోయింది. మాటి మాటికీ ఏడుస్తూ వుండడం.... తల్లిమాట వినకుండా వేధించడం. పాలగ్లాసు విసిరేస్తూ ఏడ్చి రాలుగాయిగా పంతం పట్టడం నేర్చుకున్నాడు. మాలతి వాడిని సముదాయించలేక సతమతమైపోతోంది. అదను దొరికితే చాలు గీతప్రక్కచేరి "చిన్నమ్మా....మన చిట్టిపాపాయి కాళ్ళు యింతుంటాయా? మరి వాడికి సాయంగా నేనిక్కడే పడుకోనా?.... నాకు ఎత్తుకోడం నేర్పిస్తావా? మా స్కూల్లోవిజయ తమ్ముడిలాగే గులాబీలా వుంటుందా మన పాపాయి?...." అంటూ ప్రశ్నలు.

"చిన్నమ్మా.... నాకు యిష్టమని అమ్మ మైసూరుపాకు చేసి డబ్బాలో పోస్తే మెల్లిగా తెచ్చేశాను నీకోసం.." అంటూ.., చేతిలో పదిలంగా దాచి తెచ్చిన మైసూరుపాక్ గుండని ఆప్యాయంగా అందుకొని వాడి చిన్ని చేతులని ముద్దాడి గుండెల్లో పొదువుకొనేది వాడిని.

"[illegible] తీసుకొస్తారు? వీడిని తన పిల్లల్లోంచి వేరుచేసి తప్పు చేసిం

# ఐడియల్ పర్సెంట్

వంద 'ఎన్యూమరేటర్సు' కన్న
ఈ "కంజక్టివైటిస్" మిన్న!
మొత్తం జనాభాలో
ఒక్కరిని వదలకుండా
చక్కగా అందర్నీ లెక్కపెడుతోంది!

—చలమ్

దేమో" అనిపించింది మొదటిసారిగా.

'అక్కయ్య ఎంత ప్రేమగా పెంచినా వాడికి కావలసింది ప్రేమ కాదిప్పుడు. వాడు ప్రేమించడానికొక తోడు....' గీత మనసులో ఆ క్షణంలోనే ఒక ఆలోచనకు అంకురార్పణ జరిగింది.

* * *

"గీతా....ఈసారి ఎవరు? పాపా? బాబా...." లాలనగా అడిగిన భర్తకు.

"ఎవరో.... ఒకరు లెద్దురూ...."అని సమాధాన మిచ్చింది పొడిగా.

"ఎందుకా నిరాశ? .... ఇద్దరికంటే పెంచలేమని భయంగావుందా?....అలాంటి దిగులేం పెట్టుకోకు....నా కీయేడు ప్రమోషన్ ఖాయం.... అయినా ఈసారి యింక ఫుల్‌స్టాప్ పెట్టేద్దాములే. బాబు పుడితే బాధే లేదు. పాప పుడితే ఇద్దరికీ పెళ్ళిళ్ళు ఈ కాలంలో చెయ్యగలమా? అని అయినా ఎవరో ఒకరులెద్దూ. ఎవరైనా మనకి బరువుకాదు" అంటూ సర్దుకొన్నాడు.

"ఏమండీ మన రవి ఒక్కడూ అక్కడ వుండలేకపోతున్నాడు" అంది దిగులుగా.

"అదేం.... ఒక్కడూవుండటమేవిటి.. మీ అక్కా, బావా లేరూ!"అన్నాడు నవ్వుతూ మూర్తి.

"అది కాదండీ....వాడక్కడ 'లోన్లీ'గా ఫీలవుతున్నాడనిపిస్తోంది" అంది మూర్తికూడా ఈ మధ్య గీత వాడిపై మమకారం పెంచుకోవడం గమనిస్తూనే వున్నాడు.

"పోనీ .... తెచ్చేసుకుందాం ఏమిటి మనింటికి?" అన్నాడు నవ్వుతాలికన్నట్టు....

"అబ్బే అదెలా కుదురుతుంది?.... అక్కయ్య నొచ్చుకోదూ...."

"మరి—"

"అదే .... ఆలోచిస్తున్నాను...."

"అనవసరంగా బుర్ర పాడుచేసుకోకు గీతా.... చిన్న పిల్లలెవరైనా అంతే.... వాడికేం తక్కువని బాధపడతావ్...." గీత మరి రెట్టించలేదు.

* * *

అనుకున్న రోజు రానే వచ్చింది. నర్సింగ్‌హోంలో గీతకి ఆడపిల్ల! మాలతి దగ్గరుండి అన్ని అవసరాలూ చూస్తోంది. పాప చిన్ని చిన్ని చేతులతో, గులాబీ బుగ్గలతో ఎంతో అందంగా వుంది. భాను అంత విశాలమైన కళ్ళు కాకపోయినా.... పెద్దదయితే గీత రంగులో యింకా అందంగా వుంటుందనిపిస్తుంది.

ఆ రోజు "డిస్చార్జి" చేస్తారు గీతని. ప్రొద్దుటే ఫ్లాస్కులో కాఫీ పోసుకుని వస్తున్న మాలతిని వెంబడించాడు రవి. ఉయ్యాల్లో పాపని రెండు చేతులతో రాస్తూ ఒకటే గెంతులు —

కాఫీ వంచి గ్లాసులో పోస్తూ అడిగింది మాలతి —"పాపకేం పేరు పెడతారే గీతా...."

"నువ్వు చెప్పు...." అంది గీత నవ్వుతూ—

"ప్రొద్దుటే పుట్టింది....'ఉష' అని పెట్టండి బాగుంటుంది"

"అక్కయ్యా....పాప ఎలా వుంది?"

"పాపకేమే?....బంగారు బొమ్మ....ఎంత ముద్దొస్తోందో చూడు....రవి యింక అసలొదలడు నిన్ను...." అంది నవ్వుతూ... కాని ఆమె గొంతులో బాధ బైటపడుతూనే వుంది.

"పోనీ....నువ్వే తీసుకోకూడదూ... దీన్నికూడా...."

"గీతా!...."

"అవు నక్కయ్యా.... నీకు ఆడ పిల్లలంటే ఎంతో యిష్టమన్నావు కదూ! రవి కూడా ఎంత ముద్దో చూడు అదంటే.."

"గీతా.... యిప్పటికే నీ స్వంతాన్ని లాక్కొని నీకు ఎంతో ఋణపడి వున్నానమ్మా! నా కెంత యిష్టమైనా.... మీ ప్రేమ ఫలాన్ని యింకా ఆశించడం న్యాయం కాదు...."

"అది కాదక్కయ్యా.... నీ దగ్గర వుంటే ఒకటీ.... నా దగ్గర వుంటే ఒకటీనా? మీ మరిదిగారు కూడా ఒప్పుకున్నారు.... మేమా.... సామాన్య సంసారులం.... యిద్దరాడపిల్లలకు పెళ్ళి చెయ్యొద్దు.... నీకు యిష్టం లేకపోతే అది వేరే విషయం...." అంది.

"ఏమిటీ?.... నువ్వు హాస్యానికంటున్నావేమోనని ఇంత సేపూ అనుకొంటున్నాను.... నిజంగానే అంటున్నావా?.... మరిదిగారు ఒప్పుకుంటారా?.... నీకు మతి వుండే అంటున్నావా?" సగం మందలిస్తున్నట్లూ.... అంతలోకే ఆగని ఆనందం

ఆశ్చర్యంముప్పిరి గొనగా ఎలాఅడగాలో ఏం చెప్పాలో తెలియని దానిలా గీత మంచంమీదే కూర్చుండిపోయింది.
"కొంచెం నొచ్చుకున్నారు గానీ....నేను సర్ది చెప్పేనులే. ఇంతకీ మొగపిల్లవాడయితే యివ్వకనే పోదునేమోలే.ఇందులో నా స్వార్థంకూడా వుంది .... ఇప్పుడు నీకిద్దరూ నా కిద్దరూ.... భగవంతుడు మనిద్దరినీ సమానంగా చూడాలనే నాకీ బిడ్డనిచ్చేడు.... ఏమంటావు?...." అంది. ఆమె ఎంత సాధారణంగా చెప్పాలనుకున్నా ఆగని కన్నీళ్ళు ఉబికి పైకి వచ్చేస్తూ వుంటే కనపడకుండా మొహం వెనక్కి తిప్పుకుంది.

మాలతి ఆత్రంగా గీత తలని తన ఒళ్ళోకి లాక్కొని ప్రేమగా ముద్దాడుతూ-

"ఎంత మంచిదానివే గీతా... నీ దెంత మెత్తటి మనసు?.... నా కోసం యింత త్యాగానికి పూనుకున్నావు? నీకేం చేసి నీ రుణం తీర్చుకోనే తల్లీ!.... మోడువారిపోయిన జీవితంలో వెలుగు నింపి మా యింటిని స్వర్గంగా మార్చేవు...." ఆమె అలా ఎంతసేపో కొంత తడవు నవ్వుతూ మరికొంతసేపుదుఃఖిస్తూ...ఆశగా....ఆరాటంగా.... వేదనగా.... సంతృప్తిగా ఎన్నో.... ఎన్నెన్నో.... చెలెలిని హృదయానికి హత్తుకుంటూ చెప్తూనే వుంది.

కానీ గీతకి యివేమీ మనసులో దూరడం లేదు. ఎదురుగా ఉయ్యాల్లో పసి కందుని అపురూపంగా చూస్తూ .... మురిసి గెంతులేస్తున్న రవిమాత్రమే కనబడుతున్నాడు.

"అక్కయ్యకోసంనిన్నొదులుకున్నాను. రుణం తీర్చుకున్నా ననుకున్నాను....కాని. నీకోసం ఈ బంగారు తల్లిని వదులుకుంటున్నానురా బుజ్జీ....నీ ఒంటరితనం చూడలేక ....నిన్ను నా యింట్లోకి పిలవలేక .... ఈ పని చేస్తున్నానురా.... యింక ఇద్దరూ ఒకరికొకరుగా .... హాయిగా పెరగండి.... ఏ లోటూ లేకుండా నువ్వు పెరగాలనే నా కోరిక. నిన్ను నా పిల్లల్లోంచి వేరు చేసినదానికి నీకు చెల్లినిచ్చి తృప్తిపడుతున్నానురా బాబూ.... కష్టం.... కలిసి పంచుకోండి మీరిద్దరూ...."

ఆలోచిస్తున్న గీత కళ్ళనీళ్ళను తుడుస్తూ—

"చిన్నమ్మా.... పాప ఎంతో బాగుంది నాకిచ్చేస్తావా?" ఆశగా అడుగుతున్న రవిని దగ్గరకు తీసుకొని—

"అవును రవీ....నీకోసమే మీ అమ్మ దేముడికి పూజచేస్తే.... నీ కిమ్మనే ఈ పాపను పంపించాడు బాగుందా నీ చెల్లి."

"నిజంగా.... అచ్చం నా చెల్లేనా?.... మరి భాను ఏడవదూ?"

"అచ్చం నీ చెల్లే ....మీ యింట్లోనే... నీతోనే వుంటుంది. నీ ప్రక్కనే పడుకుంటుంది. భానుకి అన్న వున్నాడుగా....నీకు చెల్లి....ఏం!" అంది వాడిని హృదయానికి హత్తుకుంటూ.

వాడి ఆనందానికి పట్టపగ్గాలు లేవు. ప్రపంచాన్ని జయించినవాడిలా గర్వంతో ఒక్క పరుగున టేబిల్ దగ్గర పాపకు పాలు కలుపుతున్న మాలతిని చేరుకొని కొంగుపట్టి లాగుతూ—

"అమ్మా.... పాప మనదేనుట!...." వాడి మనసులో సంతోషం వ్యక్తం చెయ్యడానికి అంతకంటే మాటలు రావు వాడికి!

"అవును కన్నా.... పాప మనదే.." అంది నిండుగా నవ్వుతూ మాలతి.

తుళ్ళుతూ గెంతుతూ పాప ఉయ్యాల దగ్గరకు మాలతిని లాక్కెళుతూ రవి ఆనందంగా ఒక్క కేకవేశాడు.

"అమ్మా.... మన దేముడూ మంచాదేనే.... పాపం!"


వెలువడింది — ద్వితీయ ముద్రణ — ఆకర్షణీయమైన ముఖచిత్రంతో

చదరంగం



ఆరుద్ర

# చదరంగం

(అంతర్జాతీయ విధానము)

రచయిత : ఆరుద్ర

1. అంతర్జాతీయ విధానంలో ఆట నేర్చుకొనేవారికి సహితం ఉపయోగపడే పుస్తకం
2. ఆట ఎలా మొదలుపెట్టాలి. పావులు ఎలా నడపాలి. ఆటలో గజ. తురగబలాల ఎత్తుగడలు ఎలా ఉండాలి.
3. నియమ నిబంధనలు. వివిధ వ్యూహాల రచన. నిర్వహణ. తుదిమెరుగులు ప్రపంచ విఖ్యాత ఆటగాండ్ర ఆటలు-పద్ధతులు

"యువ చదరంగ క్రీడాకారులు తమ ఆటను శాస్త్రీయంగా, తార్కికంగా అభివృద్ధి చేసుకోడానికి ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుంది."

జి.యస్.దీక్షిత్ (కస్తూరి కప్ విజేత-ప్రథమ జాతీయ చదరంగ ఛాంపియన్)

"అంతర్జాతీయ చతురంగ విధానాన్ని పరిచయం చేసే ఉత్తమగ్రంథం, చతురంగ విజ్ఞాన కోశానికి సంగ్రహరూపం"

దర్భావెంకయ్య (ఆనాటి జాతీయ చదరంగ చాంపియన్)

ఉచితం: ఈ పుస్తకంతోపాటు చదరంగ పటము.

రు 15/-లు మనియార్డరు పంపినవారికి పుస్తకం పోస్టు ఖర్చులకు వి.పి.పి. ద్వారా పంపుతాం

బుక్ సెంటర్

న్యూస్టూడెంట్సుబుక్ సెంటర్

ఏలూరురోడ్, విజయవాడ-2